# ప్రభుత్వ మహిళా కళాశాల

(స్వయం ప్రతిపత్తి)

స్థాపితం : 1942

నాక్ గ్రేడ్ : బి++

గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522 001.

## భావవీణ ప్రత్యేక సంచిక

Journal of Literary, Culture & Language Studies

Vol. 17 - Issue. 11 - Spl. Edition - November 2020 - ISSN No. : 2456-4702

International Webinar

SAMAKALEENA KATHA











## సమకాలీన కథ

అంతర్జాతీయ అంతర్జాల సదస్సు (వెబినార్)



6 - 7

నవంబర్ 2020






నిర్వహణ :

**తెలుగు విభాగం**

ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయంప్రతిపత్తి),

గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522 001.

# Contents (విషయ సూచిక)


| | | | |
|---|---|---|---|
| 1. | చలం కథలు - స్త్రీ విముక్తి | - డా॥. పాపినేని శివశంకర్ | 16 |
| 2. | తెలుగు కథానిక - విశిష్టత | - డా॥. మధురాంతకం నరేంద్ర | 22 |
| 3. | డయాస్పోరా - తెలుగు కథ | - సాయి బ్రహ్మానందం గొర్తి | 26 |
| 4. | సమకాలీన ఉత్తరాంధ్ర కథ | - అట్టాడ అప్పల్నాయుడు | 32 |
| 5. | కథన సౌందర్యం | - పి.ఆర్. హరినాథ్ | 36 |
| 6. | ఆధునిక తెలుగు కథానిక విశిష్టత - పరిశీలన | - ఆచార్య ఎం. రామనాథంనాయుడు | 39 |
| 7. | గన్నవరపు నరసింహమూర్తి - 'వారసత్వం' కథ సమాలోచనం | - డా॥. పి. విజయకుమార్ | 47 |
| 8. | భావ దాస్యం నుంచి విముక్తిని ప్రసాదించే 'విముక్త' | - డా॥. నల్లపనేని విజయలక్ష్మి | 52 |
| 9. | నామిని "పచ్చనాకు సాక్షిగా" కథలు - సమకాలీనాంశాలు | - డా॥. కె. సుజాత | 57 |
| 10. | అంతరార్థ కథన శిల్పం | - డా॥. జి. స్వర్ణలత | 60 |
| 11. | కాళీపట్నంరామారావు గారి ఆర్తి, చావు కథలలోని మానసిక సంఘర్షణ | - డా॥. చిలకా అనిత | 64 |
| 12. | ఆదివాసీల ఆత్మగానం జగదీష్ కథలు | - సుంకర గోపాలయ్య | 67 |
| 13. | సీమ స్థైర్యానికి ప్రతీక మిట్టూరు సినక్క | - డా॥. టి. జాన్ కిరణ్‌బాబు | 70 |
| 14. | ముస్లిం కథలు - పరిశీలన | - డా॥. ఎం. ఫామిద బేగం | 75 |
| 15. | చాసో కథల్లో స్త్రీ | - డా॥. మానమ మునిరత్నం | 78 |
| 16. | బాలకథా సాహిత్యం - సమకాలీనత | - డా॥. కందేపి రాణీప్రసాద్ | 83 |
| 17. | దృక్పథమే జీవితం | - డా॥. పి.ఎ. సత్యనారాయణ | 88 |
| 18. | గుడిపాటి వెంకటచలం - భార్యకథ - సమకాలీనత | - డా॥. వాసిరెడ్డి భవాని | 90 |
| 19. | తెలుగు కథ - పాలగుమ్మి శిల్పం | - డా॥. సి. నర్సింహులు | 93 |
| 20. | పాకాల యశోదారెడ్డి కథలు - రచనా శిల్ప వైవిధ్యం | - కె. నవీనరాణి | 96 |
| 21. | ఊరబావి కథలో దళిత స్త్రీవాద సమకాలీనత | - సూరేపల్లి పద్మావతి | 101 |
| 22. | సమకాలీనకథ - నమ్ముకున్న నేల | - డా॥. ఏ. వెంకటప్రసాదు | 104 |
| 23. | తొలితరం రాయలసీమ కథలు-ఉపాధ్యాయ జీవన చిత్రణ | - డా॥. కుమ్మెత లక్ష్మీనారాయణరెడ్డి | 107 |
| 24. | కోయ గిరిజనుల గుండె "చప్పుడు" | - డా॥. కపిల భారతి | 111 |
| 25. | ఒక దశాబ్దపు రాయలసీమ కథానికలు-రాజకీయ అంశాలు | - యస్. రామాంజనేయులు | 113 |
| 26. | దహేజ్ కథ - తల్లిదండ్రుల ఆక్రందన | - డా॥. డి. సుశీల | 117 |

BHAVAVEENA
Vol. 17, Issue. 11, November 2020
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# తెలుగు కథ - పాలగుమ్మి శిల్పం

- డా॥. సి. నర్సింహులు, సహాయ ఆచార్యులు, యం. వి. యస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వ), మహబూబ్‌నగరు.

భారతీయులకు కథలు చెప్పే పద్ధతి ప్రాచీనకాలం నుండే వుంది. గుణాఢ్యుని బృహత్కథలో అనేక కథలున్నవి. హాలుని గాథాసప్తశతిలో 700 ల కథలున్నాయి. పంచతంత్ర, హితోపదేశాలు కథా కావ్యాలే. మహా ఇతిహాసాలైన రామాయణ, భారత, భాగవతాలలో, పురాణాలలో అనేక కథలున్నవి. పోరంకి దక్షిణామూర్తి చెప్పినట్టు "తెలుగు వాళ్ళకు అనేక వందల సంవత్సరాలుగా కథా వాఙ్మయం వుంది. కాని దానికి నిర్దిష్టమైన రూపం ఏర్పడడం మటుకు ఈ శతాబ్దిలోనే జరిగింది. దానికి ఒరవడి పెట్టింది పాశ్చాత్య సాహిత్య సంపర్కం".

**అగ్నిపురాణంలో కథానిక గురించి...**

> **"భయానకం సుఖతరంగర్భేచ కరుణో రస:**
> **అద్భుతోన్తే సుక్లుప్తార్థనోదాత్తా సాకథానికా"**

దీర్ఘంగాకాక పొందికగా వుండటం, ఉదాత్తత కలిగి వుండటం, సంభ్రమాశ్చర్యాలు కలిగించి కరుణ అద్భుత రసాలను పోషించటం, ఆనందాన్ని కలిగించటం కథానిక లక్షణాలని చెప్పబడింది.

జానపదులకు కథలే విజ్ఞానము అని చెప్పవచ్చు. నన్నయ భారత అవతారికలో...

> **సారమతిం గవీంద్రులు ప్రసన్న కథా కలితార్థ యుక్తిలో**
> **నారసి మేలునా నితరులు అక్షరరమ్యత నాదరింప నా**
> **నారుచి రార్థ సూక్తి నిధి నన్నయ భట్టు తెలుగునన్ మహా**
> **భారత సంహితా రచన బంధురుడయ్యె జగద్ధితంబుగన్.**

ఈ పద్యంలో నన్నయకథ ప్రసన్నంగా, అర్థయుక్తితో వుండాలంటాడు ఇది శిల్పమే. కథ వాస్తవంగా కల్పనా సాహిత్యం. ఊహించి అద్భుతంగా చెప్పేది కథ. మనకు కథా సాహత్యం యెంత వున్నప్పటికి మన ఆధునిక కథా సాహిత్యమంతా పాశ్చాత్య కథాసాహిత్యం ననుసరించి వచ్చినది. వీటిని దృష్టిలో పెట్టుకొని తెలుగులో మొదటి తరం కథారచయితలుగా పేరు పొందిన రాచకొండ విశ్వనాథశాస్త్రి, కొడవటిగంటి కుటుంబరావు, మధురాంతకం రాజారాం, కాళీపట్నం రామారావు, బుచ్చిబాబు, శ్రీపాద కృష్ణమూర్తి, చాగంటి సోమయాజి, త్రిపురనేని గోపీచంద్, పాలగుమ్మి పద్మరాజు మొదలైన వారి కథలలో శిల్పవైవిధ్యం వుంది.

కథాశిల్పం అంటే? కథ ఎలా చెప్పాలి? ఎవరు చెప్పాలి? పాత్రలను ఎలా మలచాలి? ఎటువంటి నేపథ్యంలో చెప్పాలి? అన్న ప్రశ్నలకు సమాధానమే శిల్పం. అది మంచి విమర్శకులు చేసే విశ్లేషణ వల్ల అర్థంచేసుకోవచ్చు. కథలోని కేంద్రబిందువు కథాంశం. కథాంశానికి, రచయితకూ మధ్యవున్న సంబంధం వుద్దేశ్యం. కథ, కథాంశం, ఉద్దేశ్యం వస్తువుకు సంబంధించిన అంశాలైతే కథాసంవిధానం, పాత్రలు, నేపథ్యం, దృష్టికోణం శిల్పానికి సంబంధించిన అంశాలు. ఏ కథయైన శిల్ప నైపుణ్యముతో రాయకుంటే అది ఎక్కువకాలం మనదు. కాబట్టి కథా రచయిత వస్తువుతో పాటు శిల్పంపై దృష్టిపెట్టాలి. కథా రచనకు వస్తువు ప్రధానమే అయిన ఎత్తుగడ, నడక, భాష, మలుపు, పాత్రపోషణ, సన్నివేశ కల్పన, వర్ణన, శీర్షిక, ముగింపు వీటన్నిటి రచన విధానాన్ని "శైలి" అంటారు.

ప్రస్తుతము తెలుగు కథకులలో కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత, ప్రసిద్ధ కథుకుడు పాలగుమ్మి పద్మరాజుగారి "గాలివాన" కథ లోని శిల్పవైవిధ్యాన్ని పరిశీలిద్దాము.

పాలగుమ్మి పద్మరాజు వృత్తిరీత్యా ఉపన్యాసకుడు. కళాశాల అధికారులు ఉపన్యాసకులకు ఎక్కడికి వెళ్ళ

కుండా ఇళ్ళు కట్టుకోవడానికి ఉచితస్థలాలు ఇచ్చారు. అందరు అక్కడ ఇళ్ళు కట్టుకున్నారు. మామూలు ఇళ్ళే. ఇటుక గోడలు. ఉన్నట్టుండి ఒకరోజు పెద్ద గాలివాన మొదలైంది. తాటాకు పైకప్పు ఆగాలి ధాటికి ఎగిరి పోయింది. భార్యభర్తలిరువురు వేరే ప్రదేశానికి సిద్ధ మయ్యారు. పద్మరాజు గారు వెళ్ళారు. భార్య తుఫాను ధాటికి రాలేకపోయింది. గోడకూలి శిథిలాలకింద చిక్కింది. అతను అక్కడ అనుభవించిన అనుభూతిని కథగా రచన చేశాడు. అనుభవపూర్వక అవస్థనుండి పుట్టిన కథ కాబట్టి పాఠకులకు ఆసక్తి గొలుపుతుంది. ఇందులో శిల్పవైవిధ్యం అద్భుతం.

మామూలుగా కథలు ఊహాజనితాలు, ప్రస్తుత కథలో జరిగిన సంఘటనాంశాలకు ఊహను జోడించి అద్భు తంగా చిత్రించారు.

పద్మరాజు ఈ కథలో వున్న ప్రధానపాత్ర రావుగారు. రచయిత రావుగారిపాత్రలో పరకాయ ప్రవేశం చేశాడు. కథను ఎత్తుకున్నతీరు అద్భుతం. ఎందుకంటే రచయిత ఉపన్యాసకుడు. కథలోని రావుగారు కూడ ఉపన్యాసకుడే. వాస్తవంగా చాలమంది తమ ప్రవర్తనను వారే నిర్ణయించు కుంటారు. తమ నడవడిని అతిక్రమించకుండా వుండాలి. అది సత్ప్రవర్తన. దాన్ని అమలు చేయాలంటే పట్టుదల ధైర్యముండాలి. తను ఏర్పరచుకున్న నడవడి తను పాటిస్తే తన కుటుంబసభ్యులు అనుసరిస్తారు అభి మానిస్తారు. లేకుంటే ఏ చిన్నలోపం కనిపించినా ఎదురు తిరుగుతారు. అందుకే రావుగారు తమ కుటుంబంలో అందరి ఆశయాలు, ఆశలు, ఆలోచనలు తనవే. అన్ని తన నిర్ణయం ప్రకారమే జరగాలి అని కోరుకునే వాడు. తనదనుగుణంగానే కుటుంబసభ్యులను క్రమశిక్షణలో పెట్టాడు. కళాశాలలో అధ్యాపకుడు విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టాలనుకున్నట్లు. ఈ కథలో కథను ఎత్తుకున్న తీరు అద్భుతం. ఎందుకంటే తను ఉప న్యాసకుడు కదా!

ఇందులో పాత్రలను మలిచిన తీరు అద్భుతమే. కథలో రెండవ ప్రధాన పాత్ర "బిచ్చగత్తె" ఆమె బిచ్చగత్తెగా మారిన తీరు, స్నేహితునితో సహజీవనము, పిల్లలను కనడం, పెంచడం పాశ్చాత్య సంప్రదాయాన్ని తెలుపు తుంది. రావుగారి రైలు ప్రయాణంలో బిచ్చగత్తె ప్రవేశి స్తుంది. అడుక్కోవడంలో అందం, అభినయం, నేర్పు చలాకితనం రావుగారి మనసును మాలిన్యం చేశాయి. ఆమె అందం ఎవరికైన మోహం పుట్టించేటట్లు వుంటుంది అంటాడు రచయిత క్రమశిక్షణలో గిరిగీసుకున్న రావుగారు. బిచ్చగత్తెకు భిక్షవేయని రావుగారు, తన సామాను రైలులోనుండి వెయిటింగ్ రూంలోనికి తెచ్చినందుకు డబ్బుయిస్తాడు. "గాలివాన" మొదలైన తర్వాత రాత్రికి వెయిటింగ్‌రూంలో ఇద్దరు మాత్రమే వున్నారు. చలిచేతనో, భయంచేతనో, ఆడదాన్ని అంటనియ్యని రావుగారు అసహ్యించుకొనే ముష్టిదాన్ని వెచ్చని ఒళ్ళో అనుకోకుం డానో, అసక్తితోనో ఒదిగిపోతాడు.

**ఇక్కడ పాలగుమ్మి...**

"అవకాశం లేనంతవరకే అందరూ నీతిమంతులుగా వుంటారు. అవకాశం దొరికినా నీతిమంతులుగా వుండే వారు అతి కొద్దిమంది మాత్రమే, అవకాశం దొరికినప్పుడు తానుచెప్పే నీతిని ఆచరిస్తున్నాననుకొనే నీతిని విడిచిపెడతారు. తప్పు చేయడానికి వెనుకాడరు".

ఇక్కడ రావుగారు బిచ్చగత్తె చిలిపితనాలు, కొంటె తనాలతో ఆనందానుభూతిని పొందాడు. అప్పుడు ఆయనకు తానుచెప్పే నీతి, ఆచరించే నీతి గుర్తుకు రాలేదు.

ఈ సన్నివేశమంతా అందమైన సంఘటన. భయంకర మైన "గాలివాన"లో బిచ్చకాంత కౌగిలి తన భయాన్ని పోగొట్టింది. ఇక్కడ కవి మలిచిన శిల్పం పాఠకులకు కూడ ఆనందానుభూతితో పాటు ఆసక్తిని కలిగిస్తుంది.

ఇక్కడ బిచ్చపుగత్తె బిచ్చమెత్తుకోవడానికి గల కారణాలు, సహజీవనం చేసిన వాడే మోసం చేయడం,తన పిల్లలను సాకడానికి ముష్టెత్తుకోవడం కవి కల్పించిన కల్పిత వర్ణన అయినప్పటికి, ఏంజరుగుతుందో యని

పాఠకుడు ఆత్రుతగా ఎదురుచూడడం జరుగుతుంది. రైలులో దాతృత్వగుణం వున్నవారు ముష్టిదాని పిలుపుకో, మాటలకో, అందమైన చేష్టలకో ఆకర్షితులయ్యి దానం చేసినవారే. అయినప్పటికి రావుగారి మనసు కరుగలేదు. పైస ఇవ్వలేదు, పైగా కసురుకున్నాడు. కాలం రావుగారిని వర్షం రూపంలో మార్చింది. రావుగారి క్రమశిక్షణ కాటి కెళ్ళింది. వెచ్చనితోడు భయాన్నిపోగొట్టి బానిసను చేసింది. ఇదిఅనుకోని సంఘటనే. అయినా అవకాశాన్ని వాడు కున్నాడు. ఇక్కడ కవిగారు...

"సాగినంతకాలం అందరు నియమాలను పాటిస్తారు. కాని ఎప్పుడైన అవకాశం లభించిన తాము పాటించే నియమాలకు నీళ్ళొదులుతారు". అంటాడు.

నిజమే, కాళ్ళకూరి నారాయణ కవి తనచింతామణి నాటకంలో...

**ఇంతులు తారసిల్లు వఱకే పురుషాగ్రణు లెంత లేసి సా**
**మంతము లాడినం, బిగువు మాటలు పల్కిన గామినీ మణీ**
**కాంత దృగంచలాగ్ని కలి కాలవ మించుక పాటి సోకనో**
**నెంతటి పండితుండయిన నిట్టె కరుంగడె వెన్న పోలికన్**

ఈ విషయాన్ని బలపరుస్తుంది. టికెట్టు లేనందువల్ల, టికెట్టు కలెక్టరు దింపడంవల్ల బిచ్చెపు స్త్రీ రావుగారు దిగిన స్టేషన్‌లో దిగవలసి వచ్చింది. అకస్మాత్తుగా పెద్దశబ్దం. పెద్ద ఉరుములతో కూడిన "గాలివాన" రైలుస్టేషన్ షెడ్డు లేచిపోయింది. ఇది ఇద్దరు దగ్గరికి రావడానికి కలిసొచ్చిన సంఘటనే. ఇదే శిల్ప నైపుణ్యమని చెప్పవచ్చు.

మరునాడు ముష్టిదిలేదు. తన పర్సులేదు. "దొంగ ముండా" అనుకున్నాడు. మరి రావుగారు తన భార్యకు తెలువకుండానే ముష్టిదాని భర్తసొత్తును కాజేశాడు. ఇప్పుడు నాగరికుడైన తాను, నీతి నిజాయితిగా గడిపే తాను దొంగగాక మరెవరు? రావుగారు తనలో...

'గాలివాన' వస్తే మిట్టపల్లం ఏకమైనట్లే పేదలు ధనికులు ఏకమవుతారు. విలువలు మారిపోతాయి. నియమాలు తొలగిపోతాయి. ధర్మం వేదాంతం తప్పు కుంటాయి. మనిషి నిజస్వరూపం బయటపడుతుంది".

ఈ కథలో పద్మరాజు అద్భుతమైన శిల్ప నైపుణ్యముతో పాఠకుల మనస్సును అలరారిస్తూ రావుగారు లాంటి మనిషి ఎలా మార్పు చెందారో, ఒక ముష్టిది వ్యక్తిని ఎలా మార్చిందో చూపించారు. మానవ మనస్తత్వం ఎలాంటిదో తెలియజెప్పారు. అందుకే ఈ కథకు అంతర్జాతీయ బహు మతి వచ్చింది.

## ఆధార గ్రంథాలు :

1. భారతావతారిక - నన్నయ.
2. చింతామణి - కాళ్ళకూరి నారాయణ కవి.
3. "తెలుగు కథానిక - స్వరూప స్వభావాలు" - పోరంకి దక్షిణామూర్తి.
4. గాలివాన - పాలగుమ్మి పద్మరాజు.
5. తెలుగు సాహిత్య చరిత్ర - ద్వానాశాస్త్రి.

◈◈◈